
# పంచగవ్య



గోవు నుంచి వచ్చిన 5 పదార్థాలతో చేసింది కాబట్టి దీనిని 'పంచగవ్య' అంటారు. ఈ కింది తెలియ చేసిన పదార్థాలను పాలిస్తున్న ఆవుల నుంచి సేకరించాలి

## కావలసిన పదార్థాలు

- 5 కిలోల పేడ, 3 లీటర్ల మూత్రం, 2 లీటర్ల పాలు, 2 లీటర్ల మజ్జిగ, అరకిలో (500 గ్రాముల) నెయ్యి
- అరకిలో నుంచి కిలో వరకు బెల్లం (హైడ్రోజన్ సల్ఫైడ్, హైడ్రోస్ కలపని ఆర్గానిక్ బెల్లం వాడితే మంచిది)
- 3 లీటర్ల లేత కొబ్బరి బొండం నీరు, 10 నుంచి 12 కుళ్ళిన పండ్లు, 2 లీటర్ల కల్లు (దొరికితే)

## తయారు చేసి, వాడే పద్ధతి

- ముందుగా ఆవుపేడను, చల్లార్చిన నెయ్యిని ఒక కుండలో తీసుకుని చేతితో బాగా కలిపి ఒక తడిగుడ్డతో కప్పి, ప్రతిరోజు చేతితో కలుపుతూ నాలుగు రోజులు నిలువ వుంచాలి.
- ఈ నాలుగు రోజుల్లో పేడలో నెయ్యి పూర్తిగా కరుగుతుంది.
- అయిదవ రోజున పేడ, నెయ్యి వున్న కుండలో మిగిలినవి బాగా కలిపి 15 రోజుల పాటు నిలువ ఉంచాలి.
- ప్రతిరోజూ పొద్దున, మధ్యాహ్నం, సాయంత్రం తప్పనిసరిగా చేతితో బాగా కలపాలి.
- 16వ రోజు నుంచి 6 నెలల పాటు వాడుకోవచ్చు. ఈ మధ్య కాలంలో ప్రతిరోజు ఒకసారి కలపాలి.

## పంచగవ్య ఉపయోగాల

- మొక్క పెరుగుదల బాగుంటుంది
- పురుగులు, తెగుళ్లను దూరంగా ఉంచుతుంది
- మొక్క వేళ్ళ దగ్గర వ్యాధి నిరోధకత పెరుగుతుంది
- ఆకుల మీద చల్లితే నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మపోషక పదార్థాలు మొక్కకు అందుతాయి

## ఉపయోగించే విధానం

- సుమారుగా పావు లీటరు (250 మి.లీ.) పంచగవ్యను 10 లీటర్ల నీటిలో కలపాలి.
- పొలానికి తగ్గట్టుగా 200-300 లీటర్ల ద్రావణం చల్లుకోవాలి.
- పొలానికి నీరు పెట్టేటప్పుడు ఒక ఎకరానికి 5 నుంచి 20 లీటర్ల పంచగవ్యను పంట కాల్వల్లో నీరు పారేటప్పుడు పంచగవ్య కలిపి వాడవచ్చు

APDMP పల్లె జీవం

WASSAN